GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా


సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 232 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం 17-02-2025 | పేజీలు : 3

## మేడ్చల్‌లో దారుణం

- నడిరోడ్డుపై యువకుడి హత్య



**టీ మీడియా ,ఫిబ్రవరి 16,మేడ్చల్:** మేడ్చల్‌లో దారుణం చోటుచేసుకుంది. అందరూ చూస్తుండగానే నడిరోడ్డుపై ఓ వ్యక్తిని కత్తులతో దారుణంగా పొడిచి చంపిన ఘటన కలకలం రేపింది. ఉమేష్ (25) అనే వ్యక్తిని ఆదివారం సాయంత్రం గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు కత్తులతో దారుణంగా హతమార్చారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఉమేశ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ తర్వాత నిందితులు అక్కడి నుంచి తాపీగా వెళ్లిపోయారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కళ్ల ముందే ఆ వ్యక్తి చనిపోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

# రైల్వేస్టేషన్ తొక్కిసలాటలో 18 మంది మృతి

## రాష్ట్రపతి, ప్రధాని మోదీ సంతాపం

- మృతుల కుటుంబాలకు రూ.10లక్షల పరిహారం





**టి మీడియా, ఫిబ్రవరి 16,ఢిల్లీ :** కుంభమేళా యాత్రికుల రద్దీతో దిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట జరిగి 18 మంది మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. మృతుల్లో 14 మంది మహిళలు ఉన్నారు. ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లాల్సిన రెండు రైళ్లు ఆలస్యం కావటం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఈ దుర్ఘటనపై ప్రధాని మోదీ విచారం వ్యక్తం బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మరోవైపు ఈ ఘటనపై రైల్వే శాఖ విచారణకు ఆదేశించింది.

పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, శనివారం రాత్రి 9:30 సమయంలో దిల్లీ రైల్వేస్టేషన్‌లోని 14, 15 నంబర్ ప్లాట్‌ఫాంలపై ఈ దర్ఘటన జరిగింది. కుంభమేళాకు వెళ్లాల్సిన స్వతంత్ర సేనాని ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్ రాజధాని రైళ్లు ఆలస్యమయ్యాయి. పెద్దఎత్తున యాత్రికులు రావటం వల్ల రైల్వేస్టేషన్ కిక్కిరిసిపోయింది. దీంతో ప్రయాగ్‌రాజ్‌కు మరో ప్రత్యేక రైలు ఏర్పాటు చేసినట్లు రైల్వే శాఖ ప్రకటించింది. దీంతో ఆ రైలును అందుకునే క్రమంలో ప్రయాణికులు ఒక్కసారిగా ప్లాట్‌ఫాంపైకి రావటం వల్ల తొక్కిసలాట జరిగింది. సుమారు 15నుంచి 20 నిమిషాలపాటు తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. వెంటనే రైల్వే పోలీసులు, 4 అగ్నిమాపక దళాలు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని అదుపు చేశాయి. మృతదేహాలతో పాటు క్షతగాత్రులను లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఆస్పత్రికి తరలించారు.ఆ తర్వాత నాలుగు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసిన అధికారులు భక్తులను గమ్యస్థానాలకు పంపారు. ఎన్?డీఆర్?ఎఫ్ బృందాలు స్టేషన్‌కు చేరుకుని పరిస్థితిని పరిశీలించాయి. ఘటనపై రైల్వే శాఖ అత్యున్నత స్థాయి విచారణకు ఆదేశించింది. అయితే ఘటన జరిగిన సమయంలో ప్రయాణికులను నియంత్రించేందుకు రైల్వేస్టేషన్‌లో రైల్వే పోలీసులు లేరని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

### మృతుల కుటుంబాలకు పరిహారం

మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు ఇవ్వనున్నట్లు రైల్వేశాఖ అధికారులు ప్రకటించారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ.2.5 లక్షలు, స్వల్పగాయాలైనవారికి రూ.లక్ష ఇస్తామన్నారు.

### రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. బాధితులకు అండగా ఉంటామని చెప్పారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్ర మంత్రి అమిత్ షా తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా, ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఆతిశీ వెళ్లి పరామర్శించారు. బాధితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ ఘటనపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ఎంపీ రాహుల్ గాంధీతో సహా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు విచారం వ్యక్తం చేశారు.

## నాడు నాటిన విత్తనం.. నేడు మర్రి చెట్టు

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



**టీ మీడియా ,ఫిబ్రవరి 16,న్యూఢిల్లీ:** భారతదేశం ప్రపంచంలో ఆరవ అతిపెద్ద వస్త్ర ఎగుమతిదారుగా ఎదిగిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. 2030 నాటికి రూ.9 లక్షల కోట్లకు పెంచడమే లక్ష్యమన్నారు. మా దృష్టి సాంకేతిక వస్త్ర రంగంపై ఉందన్న ప్రధాని, ఈ రంగంలో భారతదేశం తన ఉనికిని చాటుకుంటోందని అన్నారుభారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం(ఫిబ్రవరి) న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన భారత్ టెక్స్ 2025 కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత్ మండపంలో మనం నాటిన విత్తనం ఇప్పుడు మర్రి చెట్టుగా మారే మార్గంలో ఉందని అన్నారు. భారత్ టెక్స్ ఇప్పుడు ఒక మెగా గ్లోబల్ టెక్స్‌టైల్ ఈవెంట్‌గా మారిందన్నారు. టెక్స్‌టైల్ పరిశ్రమ నాయకులు భాగస్వామ్యం చేసుకోవడానికి, సహకరించుకోవడానికి ఒక వేదికను అందిస్తుంది. ఇక్కడికి వచ్చే ప్రతి వ్యక్తికి స్థానికం నుండి ప్రపంచానికి వెళ్ళే అవకాశం లభిస్తోందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.భారత్ టెక్స్‌టైల్ రంగం ఒక ప్రధాన ప్రపంచ కార్యక్రమంగా మారిందని ప్రధాని మోదీ అన్నారు. 120 కి పైగా దేశాలు ఇందులో పాల్గొంటున్నాయని ప్రధానమంత్రి తెలిపారు. కేవలం రూ.75 కోట్ల పెట్టుబడితో 2,000 మందికి ఉపాధి లభించే అవకాశం ఉన్నందున, బ్యాంకింగ్ రంగం వస్త్ర పరిశ్రమకు మద్దతు అందించాలని ఆయన కోరారు.గత సంవత్సరం భారతదేశ వస్త్ర, దుస్తుల ఎగుమతులు ఏడు శాతం వృద్ధిని నమోదు చేశాయని ప్రధాని మోదీ అన్నారు. ప్రస్తుతం, భారతదేశం ప్రపంచంలో ఆరవ అతిపెద్ద వస్త్ర ఎగుమతిదారుగా ఉంది. 2030 నాటికి ప్రస్తుత రూ.3 లక్షల కోట్ల నుండి రూ.9 లక్షల కోట్లకు పెంచడమే మా లక్ష్యం. మా దృష్టి సాంకేతిక వస్త్ర రంగంపై ఉందని, ఈ రంగంలో భారతదేశం తన ఉనికిని చాటుకుంటోందని ఆయన అన్నారు. భారతదేశం అధిక-గ్రేడ్ కార్బన్ ఫైబర్ తయారీ వైపు పయనిస్తోందని, వస్త్ర రంగానికి నైపుణ్యం కలిగిన ప్రతిభావంతుల సమూహాన్ని సృష్టించడానికి కృషి చేస్తోందని ప్రధాన మంత్రి తెలియజేశారు.గత సంవత్సరం భారత్ టాక్స్‌లో చేరిన తర్వాత, కొత్త కొనుగోలుదారులు పెద్ద ఎత్తున దొరికారని, వ్యాపారం విస్తరించిందని కొంతమంది చెప్పారని ఆయన అన్నారు. డిమాండ్ చాలా ఎక్కువగా ఉంది. మేము దానిని తీర్చలేకపోతున్నామన్న ప్రధాని, బ్యాంకింగ్ రంగ సంస్థలు వస్త్ర రంగంలో పెట్టుబడి, ఇతర అంశాలను ప్రోత్సహించాలని సూచించారు. భారత్ టెక్స్ కార్యక్రమంలోని దుస్తుల ద్వారా కూడా సాంస్కృతిక వైవిధ్యం కనిపిస్తుందని ఆయన అన్నారు. ఇదే సరైన సమయంబీ మన వైవిధ్యం, ప్రత్యేకత ఇటువంటి కార్యక్రమాల ద్వారా వస్త్ర పరిశ్రమను విస్తరించడానికి ఒక మాధ్యమంగా మారాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు.

## ట్రైన్ల పేర్ల వల్లే ఇదంతా

- తొక్కిసలాటకు కారణాలు
- కీలక విషయాలు వెల్లడించిన దిల్లీ పోలీసులు



**టి మీడియా, ఫిబ్రవరి 16, ప్రయాగ్‌రాజ్ :** ప్రయాగ్‌రాజ్ వెళ్లే ట్రైన్లపేర్లు ,ఇతర ట్రైన్ల పేర్లు దాదాపు ఒకేలా ఉండటమే దిల్లీ రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాటకు దారితీసిందని దిల్లీ పోలీసులు తెలిపారు. 'ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్', 'ప్రయాగ్‌రాజ్ స్పెషల్' ట్రైన్ల పేర్లతో ప్రయాణికులు గందరగోళానికి గురయ్యారని వెల్లడించారు. ఈ మేరకు చేసిన అనౌన్స్‌మెంట్‌తో తమ రైలు అనుకుని ప్రయాణికులు వేరే ప్లాట్‌ఫామ్ వద్దకు దుసుకెళ్లారని చెప్పారు. అంతేకాకుండా కొన్ని రైళ్లు ఆలస్యం కావడం కూడా ఈ ఘటన జరగడానికి కారణమని వెల్లడించారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దిల్లీ రైల్వే స్టేషన్‌లోని 16వ ప్లాట్‌ఫామ్ వద్దకు 'ప్రయాగ్‌రాజ్ స్పెషల్' రైలు వస్తుందని అనౌన్స్‌మెంట్ వచ్చింది. అదే సమయంలో 'ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్' కోసం 14వ ప్లాట్‌ఫామ్‌పై వేచి చూస్తున్న ప్రయాణికులు గందరగోళానికి గురయ్యారు. 14వ ప్లాట్?ఫామ్?కు బదులు తమ ట్రైన్ 16వ ప్లాట్‌ఫామ్ పైకి వస్తుందనుకుని అటువైపు పరుగులు తీశారు. ఈ క్రమంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిపై ఒక్కసారిగా జనం గుమిగూడారు. వంతెనపై నుంచి దిగుతున్న క్రమంలో మెట్లపై స్లిప్ అయి ఒకరిపై ఒకరు పడిపోయారు. ఫలితంగా తొక్కిసలాటకు దారితీసింది. ప్రతి గంటకు 1,500 సాధారణ టిక్కెట్లను రైల్వే విక్రయించిందని, ఫలితంగా స్టేషన్ మరింత రద్దీగా మారిందని ఉత్తర్ రైల్వే సీపీఆర్ఓ హిమాన్షు ఉపాధ్యాయ తెలిపారు.

ట్రైన్ల పేర్లకు తోడు, ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లాల్సిన 4 రైళ్లలో మూడు ఆలస్యం అయ్యాయి. దీంతో స్టేషన్‌లో అనూహ్యంగా ప్రయాణికుల సంఖ్య పెరిగింది. తొక్కిసలాట జరిగిన సమయంలో ప్లాట్‌ఫామ్ 14 వద్ద ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్, ప్లాట్‌ఫామ్ 12 వద్ద మగధ్ ఎక్స్‌ప్రెస్, ప్లాట్‌ఫామ్ 13 వద్ద స్వతంత్ర సేనాని ఎక్స్‌ప్రెస్, ప్లాట్‌ఫారమ్ 15 వద్ద భువనేశ్వర్ రాజధాని ఉన్నాయి.

### హై లెవెల్ మీటింగ్

తొక్కిసలాట నేపథ్యంలో దిల్లీ పోలీసులు ఆదివారం ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. డీసీపీ స్థాయి అధికారి నేతృత్వంలో దర్యాప్తు ప్రారంభించారు. అంతేకాకుండా ఇలాంటి ఘటనలు జరగకుండా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుంచి మరో 6 కంపెనీల బలగాలను సిద్ధంగా ఉంచారు.

### ఉన్నత స్థాయి విచారణ కమిటీ

ఈ ఘటనపై ఇద్దరు సభ్యులతో ఉన్నత స్థాయి విచారణ కమిటీని (హెచ్ఏజీ) ఏర్పాటు చేసింది రైల్వే శాఖ. నార్తర్న్ రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ నర్సింగ్ డియో, నార్తర్న్ రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ సేఫ్టీ కమిషనర్ పంకజ్ గంగ్వార్ ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. దర్యాప్తులో భాగంగా రైల్వే స్టేషన్‌లోని అన్ని వీడియో ఫుటేజీలను భద్రపరచాలని కమిటీ ఆదేశించింది.

### ఆ చిన్నారులకు అమ్మ లేదు!

సంగం విహార్?కు చెందిన పింకీ దేవీ తన ఇద్దరు మైనర్? కుమారులతో కుంభమేళాకు బయలుదేరింది. 14-15 మంది బృందంలో ప్రయాగ్?రాజ్? వెళ్తోంది. ఈ క్రమంలో దిల్లీ రైల్వే స్టేషన్?లో జరిగిన తొక్కిసలాటలో మృతి చెందింది. నిర్లక్ష్యం, రైల్వే స్టేషన్ నిర్వహణ లోపం వల్లే ఈ ఘటన జరిగింది ఆమె బంధువు పింటు శర్మ ఆరోపించారు.

### ఎటు చూసినా ప్రయాణికుల వస్తువులే

14, 15 ప్లాట్‌ఫామ్‌లలో ప్రయాణికుల చెప్పులు, వస్తువులు, దుస్తులు, ఆహారం ప్యాకెట్లు చెల్లచెదురుగా పడి ఉన్నాయి. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్నందున రైల్వే స్టాఫ్? రంగంలోకి దిగారు. ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా రాత్రంగా శ్రమించి వాటిని తొలగించారు. " ఎక్కడ చూసినా ప్రయాణికుల వస్తువులే. సగం తిని వదిలేసిన ఆహారం, చెప్పులు ఉన్నాయి. అందులో చిన్నారులు స్కూల్ బ్యాగ్ కూడా కనిపించింది. ప్రయాణికులకు వారి వస్తువులు తీసుకోవడానికి కూడా సమయం దొరకలేదు. ప్రాణాలు కాపాడుకోవడానికి పరుగుతీశారు" అని ఓ రైల్వే ఉద్యోగి తెలిపారు.

### ప్రయాగ్‌రాజ్ అలర్ట్

దిల్లీ తొక్కసలాట నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ రైల్వే స్టేషన్లలో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. ఇంతకుముందు జారీ చేసిన ప్రోటోకాల్స్‌కు అందరూ కట్టుబడి ఉండాలని ఆయా స్టేషన్లకు సూచించారు. ప్రోటోకాల్స్ ప్రకారం ప్రయాణికులు సిటీ సైడ్ ప్రవేశ ద్వారం నుంచి రైల్వే స్టేషన్‌కు రావాల్సి ఉంటుంది. ప్రయాగ్‌రాజ్ జంక్షన్ వద్ద సివిల్స్ లైన్స్‌లో బయటకు వెళ్లాలి. ప్లాట్‌ఫామ్‌ల వద్దకు ట్రైన్స్ వచ్చే వరకు ప్రయాణికులు హోల్డింగ్ ఏరియాలో వేచి ఉండాలి.

## బఫర్ జోన్, ఎఫ్టీఎల్ భూములు ఆక్రమించారు

- రాష్ట్రవ్యాప్తంగా 20 వేల ఎకరాలకు పైగా కబ్జా
- 'ఎఫ్‌టీఎల్'లో పట్టాలు సృష్టించి రైతుబంధు స్వాహా



**టి మీడియా, ఫిబ్రవరి 16,హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్రవ్యాప్తంగా 7వేలకు పైగా చెరువుల్లో దాదాపు 20వేల ఎకరాల విస్తీర్ణంలో పట్టాలు సృష్టించిన ఆక్రమణదారులు గత ఆరేళ్లలో రూ.కోట్ల ప్రజాధనాన్ని రైతుబంధు పేరుతో స్వాహాచేశారు. ఈ మేరకు గత ప్రభుత్వ హయాంలో కొండలు, గుట్టలకు సంబంధించి సాగుయోగ్యయ లేని భూములను రైతుబంధు ఇచ్చారనే ఆరోపణలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన నీటిపారుదల, రెవెన్యూ, వ్యవసాయశాఖల అధికారులు విస్తుగొలిపే విషయాలెన్నో తెలిశాయి.చెరువుల శిఖం, ఎఫ్టీఎల్, బఫర్‌జోన్లలోని భూములను అక్రమంగా పట్టా చేయించుకుని రైతుబంధు తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. సంయుక్త సర్వే పూర్తయితే ఈ విస్తీర్ణం అమాంతం పెరిగే అవకాశముందని నీటిపారుదల శాఖ వర్గాలు చెబుతున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే 3వేలకు పైగా ఎకరాలకు పలు చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిలో పట్టాలున్నట్లు గుర్తించిన అధికారులు వాటికి రైతుభరోసా నిలిపేశారు. కబ్జాలకు కొన్నిచోట్ల అధికారులూ సహకరిస్తున్నట్లు సంయుక్త సర్వేలో గుర్తించినట్లు తెలిసింది. మరోవైపు చాలాచోట్ల చెరువులకు సంబంధించి నీటిపారుదల, రెవెన్యూ శాఖల వద్ద సరైన రికార్డుల లేవు.

### రైతుభరోసా నుంచి తొలగింపు

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలంలోని చింతల చెరువు వాస్తవ విస్తీర్ణం 62 ఎకరాలు. ఇందులో ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లలోని 32 ఎకరాలను కొందరు అక్రమంగా పట్టాలు చేయించుకున్నారు. అలా గత ఆరేళ్లుగా రైతుబంధు పొందారు. తాజాగా నీటిపారుదల శాఖ క్షేత్రస్థాయి పరిశీలనలో అధికారులు ఈ విషయాన్ని గుర్తించారు. ఆ పట్టాలను రద్దుచేయడానికి రెవెన్యూశాఖకు లేఖ రాశారు. ఈ విస్తీర్ణాన్ని రైతుభరోసా జాబితా నుంచి తొలగించారు. చెరువులోని మరో 20 ఎకరాలను కొందరు రియల్టర్లు, ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేశారు. ఇక్కడ ఎకరా రూ.2 కోట్ల వరకు పలుకుతోంది. రాష్ట్రవ్యాప్తంగా కబ్జాలకు గురవుతున్న చెరువులను గుర్తించి, వాటికి హద్దులను నిర్ణయించి, చుట్టూ ఫెన్సింగ్ లాంటి నిర్మాణాలను చేపట్టాలని గతంలో రాష్ట్ర ప్రభుత్వం భావించింది. వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థ లేకపోవడంతో పలుచోట్ల రెవెన్యూ, పోలీసు అధికారుల సహాయంతో హద్దుల నిర్ధారణకు చర్యలు చేపట్టినా.. క్షేత్రస్థాయిలో రెవెన్యూ, పోలీసు శాఖల నుంచి అప్పట్లో ఆశించిన సహకారం లభించలేదు. దీంతో కార్యరూపం దాల్చలేదు. అలా చాలా చెరువులు కబ్జాలకు గురవుతూ వస్తున్నాయి. ఆరేడేళ్లుగా గ్రామస్థాయిలో వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థ లేకపోవడమూ చెరువులు వేగంగా కబ్జాలకు గురవడానికి కారణంగా అధికారులు చెబుతున్నారు. చెరువుల సమాచారం లేకపోవడంతో ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా అక్రమ పట్టాలున్నట్లు గుర్తించిన అధికారులు తొలిదశలో రైతుభరోసా నిధులు పొందకుండా ఆపగలిగారు. అయితే ఆ పట్టాలను రద్దుచేసి, కబ్జాలను తొలగించి శాశ్వత చర్యలు తీసుకుంటేనే నీటివనరుల రక్షణకు ప్రయోజనం ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. "చెరువుల పరిరక్షణలో రికార్డులే కీలకం. రాష్ట్రవ్యాప్తంగా 30 శాతం చెరువులకు సంబంధించి సరైన సమాచారం లేదని అధికారులు తెలిపారు. ఈ కారణంగానే హద్దుల నిర్ధారణ జరగడం లేదని పేర్కొన్నారు. పాత దస్త్రాలను వెలికితీసి ప్రతి చెరువుకు రికార్డులను అనుసరించి హద్దులు గుర్తిస్తేనే నీటి వనరులను సంరక్షించగలమని నీటిపారుదల శాఖ ఉన్నతాధికారి ఒకరు స్పష్టం చేశారు.65ఎకరాలు గుర్తించి : రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం జైసేవాలాల్ కమ్మరిపేట తండాలోని రంగినేని చెరువు విస్తీర్ణం ఎంతో నీటిపారుదలశాఖ రికార్డుల్లో లేదు. దీంతో పలువురు చెరువును మట్టితో నింపుతూ వ్యవసాయ భూములుగా మార్చేశారు. ఇప్పటివరకు 65 ఎకరాలను గుర్తించి రైతుభరోసా నుంచి తొలగించారు. ఇది రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని అల్మాస్‌పూర్ రంగం చెరువు. మొత్తం విస్తీర్ణం 80 ఎకరాలు. ఈ చెరువు ఎఫ్‌టీఎల్‌లో 31 ఎకరాలకు పట్టాలున్నట్లు నీటిపారుదల అధికారులు గుర్తించారు.

## గంజాయ్ బ్యాచ్ వీరంగం..

- పోలీసును ఢీకొట్టి పరార్



**టీ మీడియా ,ఫిబ్రవరి 16, భద్రాచలం:** పోలీసుల పని పోలీసులదే.. తమ పని తమదే అంటూ రెచ్చిపోతున్నారు మత్తు బ్యాచ్. పోలీసుల ఎత్తులకు పైఎత్తులు వేస్తూ సరికొత్త అవతారం ఎత్తుతున్నారు. ఒకదారి మూసుకుపోతే మరో దారి ఎంచుకుంటు న్నారు. ఎవరికీ అనుమానం రాకుండా తెలివిగా మత్తు బిజినెస్ చేసేస్తున్నారు. అయితే, ఎన్ని జిమ్మిక్కులు చేసినా.. చివరికి పోలీసులకు అడ్డంగా దొరికిపోతున్నారు. ఈ క్రమంలోనే.. పోలీసుల్ని బైక్‌తో ఢీకొట్టి గంజాయి గ్యాంగ్ పరార్ అవ్వడం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సంచలనంగా మారింది.. ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గంజాయి అక్రమ రవాణా దారులు రెచ్చిపోతున్నారు.. దీంతో పోలీసులు వారిని పట్టుకునేందుకు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి .. తనిఖీలు నిర్వహిస్తున్నారు.. ఈ క్రమంలోనే.. బైక్‌పై అక్రమంగా గంజాయి తరలిస్తున్న వాహనాన్ని ఆపేందుకు ప్రయత్నించిన పోలీసును నిందితులు బైక్ తో ఢీకొట్టి అక్కడినుంచి పరారయ్యారు.గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ బ్రిడ్జి సెంటర్ చెక్ పోస్టు వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే.. తనిఖీల్లో భాగంగా బైక్‌పై వెళ్తున్న వారిని ఆపేందుకు ఓ పోలీసు ప్రయత్నించారు.. బారికేడ్ సాయంతో పోలీసు గంజాయ్ బ్యాచ్ ను అడ్డుకున్నా.. నిందితులు వాహనాన్ని ఆపకుండా ఏకంగా పోలీసును ఢీకొట్టి పరారయ్యారు. ఈ ఘటనలో పోలీసుకు స్వల్ప గాయాలైనట్లు పేర్కొంటున్నారు.అయితే.. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు అక్కడున్న సీసీ కెమెరాల్లో నమోదయ్యాయి.. కాగా.. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈఘటన స్థానికంగా కలకలం రేపింది.



# బైకర్స్‌కు హై అలర్ట్

- హెల్మెట్ లేనిదే బయటకు వెళ్లకండి
- ప్రమాదాల్లో ద్విచక్ర వాహనదారులే ఎక్కువ
- నివేదిక వెల్లడించిన రోడ్ సేఫ్టీ విభాగం



**టి మీడియా, ఫిబ్రవరి 16,హైదరాబాద్ బ్యూరో:**
రాష్ట్రంలో నిత్యం ఎక్కడో ఒక చోట రోడ్డు ప్రమాదం జరుగుతూనే ఉంటుంది. ఆ ప్రమాదాల్లో ద్విచక్ర వాహనదారులే ఎక్కువగా ఉంటున్నారు. వారి మరణాలే ఎక్కువగా ఉంటున్నాయి. తెలంగాణ రోడ్? సేఫ్టీ నివేదిక-2024 ప్రకారం మొత్తం రోడ్డు ప్రమాద మృతుల్లో ద్విచక్ర వాహనదారులే 53 శాతం వరకు ఉన్నారని వెల్లడించింది. గతేడాది జనవరి నుంచి నవంబర్ వరకు జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 7,056 మంది మరణించారు. ఇందులో అన్ని మరణాలూ శిరస్త్రాణాలు లేకుండా ప్రయాణించడం వల్లే సంభవించాయని ఆ విభాగం పరిశీలనలో తేలింది.మోటారు వాహనాల చట్టం ఉల్లంఘనలకు సంబంధించి గతేడాది 1,14,77,078 కేసుల్లో సుమారు రూ.317.73 కోట్ల జరిమానాలు విధించారు. వాటిల్లో 68.8 శాతం శిరస్త్రాణం ధరించని కేసులే ఎక్కువగా ఉన్నాయి. ఇలాంటి కేసులదే ప్రథమ స్థానం కాగా, విధించిన జరిమానా సుమారు రూ.1.22 కోట్లు. కాగా మరణాల్లో తర్వాతి స్థానం పాదచారులది. వీరి సంఖ్య 4,817 గా ఉంది. మొత్తం మృతుల్లో పాదచారులు 1,371 మంది అంటే 19.43 శాతం ఉండగా, మరో 264 మందికి తీవ్రగాయాలు అవ్వగా, 3,186 మందికి స్వల్ప గాయాలు అయ్యాయి. ఇలాంటి రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా సైబరాబాద్? కమిషనరేట్? పరిధిలోనే అత్యధికంగా జరిగాయి. 3,829 కేసులు చోటు చేసుకున్నాయి. ఆ తర్వాత హైదరాబాద్? కమిషనరేట్?లో 3,498, రాచకొండ కమిషనరేట్?లో 3,207, వరంగల్ కమిషనరేట్‌లో 1,305 నమోదయ్యాయి.

### జిల్లాల వారీగా


జిల్లాల పరంగా చూస్తే సంగారెడ్డి జిల్లాలో గరిష్ఠంగా 895 రోడ్డు ప్రమాదాలు జరిగాయి. మరణాల విషయానికి వస్తే సైబరాబాద్?లోనే ఎక్కువగా మరణాలు సంభవించాయి. సైబరాబాద్?లో 842 మంది, రాచకొండలో 652, వరంగల్?లో 410 మంది మృతి చెందారు. జిల్లాల పరంగా సంగారెడ్డి జిల్లాలో 382 మంది గరిష్ఠంగా మరణించారు. ఆ తర్వాత నల్గొండలో 360 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారు.ద్విచక్రవాహనాలే అత్యధికం : ప్రమాదాల బారిన పడుతున్న వాహనాల్లో బైకులే ఎక్కువగా ఉన్నాయి. ఇవి 11,400 కాగా, 4 చక్రాల వాహనాలు 3,867, ఆటోలు 1,105, లారీలు/ట్రక్కులు 1,076 ప్రమాదాలు జరిగాయి. బస్సులు 462 ప్రమాదాలతో ఐదో స్థానంలో ఉన్నాయి.ఉదయం వేళ మృత్యు హేల : ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు ఉదయం వేళల్లోనే జరుగుతున్నాయి. ఉదయం 6 నుంచి 9 గంటల మధ్య 4,845 ప్రమాదాలు జరగ్గా, 9 నుంచి 12 గంటల మధ్య 4,365 ప్రమాదాలు, మధ్యాహ్నం 12-3 గంటల మధ్య 3,602, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య 3,258 ప్రమాదాలు జరిగాయి. అయితే ఇప్పుడు ఇవి తగ్గుతూ వస్తున్నాయి. 2024లో మొత్తం 23,491 ప్రమాదాలు జరగ్గా, అందులో మరణాలు 7,056 సంభవించగా, తీవ్రగాయాలు అయిన వారు 1,307, స్వల్పంగా గాయపడిన వారు 20,357 మంది ఉన్నారు. అందుకే ద్విచక్ర వాహనాలపై బయటకు వెళ్లేటప్పుడు కాస్త జాగ్రత్తగా వెళ్లడం ఉత్తమమైన మార్గం.



## రజతోత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**టిమీడియా, ఫిబ్రవరి 16, మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి రజతోత్సవంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లి జాతరలో పాల్గొన్నారు.అనంతరం వేద పండితుల ఆశీర్వచనాల మధ్య అమ్మవారి ఆశీస్సులు స్వీకరించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరూ పై ఉండాలని కోరారు.అమ్మవారి రజతోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ముత్యపాక సహదేవ్, పెరిమాల రవి, ముత్యపాక నర్సింగ్ రావు, బైగన్ నర్సింగ్ రావు, తుపాకుల నర్సింగరావు, తుపాకుల సురేష్, పెరిమాల రాకేష్, మరియు చిత్తారమ్మ ఆలయ చైర్మన్ అంతయ్య గౌడ్ , ఇంద్రసేనారెడ్డి, ఆర్ బాలరాజ్, చౌద శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్ కమిటీ సభ్యులు,ప్రజలు, భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకలో పాల్గొన్న డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి



**టీ మీడియా, ఫిబ్రవరి 16, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణంలోని 21 వార్డుకు చెందిన కురుమయ్య %ಡ% కాంతమ్మ ల కూతురు లావణ్య %ಡ% శివ కుమార్ ల వివాహానికి వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు. ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జయన్న తిరుమలాపురం కృష్ణయ్య %ಡ%కృష్ణమ్మల కొడుకు శ్రీహరి %ಡ%లక్ష్మీల వివాహానికి జిల్లెల ఆదిత్య రెడ్డి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఆదిత్య రెడ్డి నూతన వధూవరులకు అక్షింతలు వేసి నిండు నూరేళ్లు పిల్లాపాపలతో చల్లగా ఉండాలని దీవించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో పెబ్బేర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్ , గోపాల్ పేట్ నాయకులు జిల్లెల ప్రవీణ్ రెడ్డి, ఆంజనేయులు, గట్టు రాజు బంధుమిత్రులు పాల్గొన్నారు.అదే విధంగా కొత్తకోట పట్టణ కేంద్రంలో శ్రీ కృష్ణ దేవాలయం లో శ్రీ కృష్ణ పరమాత్మ విగ్రహ ప్రతిష్ఠాపన ద్వజస్తంభ ప్రతిష్ఠాపనకు హాజరు కాలేకపోవడంతో అదివారం స్వామి వారిని దర్శించుకున్న వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆదిత్య రెడ్డిని శాలువతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కొత్తకోట మండల్ మాజీ జెడ్పిటిసి డాక్టర్ పీజే బాబు ,పెబ్బేరు యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్ నాయుడు, కొత్తకోట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చర్చి ప్రారంభంకి ముఖ్య అతిథులుగా హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి16,మేడ్చల్ :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్ సంజయ్ గాంధీ నగర్ పరధిలోని షాపూర్ నగర్ లో నూతనంగా నిర్మించిన ఎస్ టి . మాథ్యూస్ చర్చ్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో కె అనిల్ కుమార్ (బుజ్జి), 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నాగారి శ్రీధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, సల్మాన్ రాజ్, భాస్కర్ రెడ్డి, గొల్ల జాన్, రోషన్, నర్సింహా రెడ్డి, శ్యామ్, చారీ మరియు పాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.




## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే.: కమిషనర్

**టీ మీడియా, ఫిబ్రవరి16,మేడ్చల్ :**
మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ , 16నుండి 25, వరకు స్వీప్ సర్వే , అనగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, చేసుకొని వారు ఎవరైనా ఉంటే ఈ 12 రోజులు సర్వే చేయించుకోవచ్చని కమిషనర్ తెలిపారు, అదేవిధంగా మున్సిపల్ ఆఫీసు నందు ప్రజా పాలన కేంద్రం, హెల్ప్ డెస్క్ ను ప్రారంభించడం జరిగింది. ఎవరైనా పైన చూపించిన కుల గణన చేసుకొ పోయి ఉంటే వారు టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా గాని, ఆన్ లైన్ ఫీల్డ్ సర్వే ఫామ్ ద్వారా గాని, మీ ఇంటికి వచ్చే ఎనిమినేటర్ ద్వారా గాని, ఫామ్ నింపి ఇవ్వచ్చు, దాని కొరకు మున్సిపల్ ఆఫీసు నందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రజా పాలన సేవ కేంద్రం ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్స్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధిలో మాజీ ఎమ్మెల్యే పాత్ర కీలకం

- దయానంద్ ముదిరాజ్



**టీ మీడియా, ఫిబ్రవరి 16, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణంలో వనపర్తి నియోజకవర్గ సామాజిక యువ నాయకులు దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ వనపర్తి పట్టణంలో ఇండోర్ స్టేడియం క్రీడా ప్రాంగణానికి మాజీ శాసన సభ్యులు డాక్టర్ బాల క్రిష్టయ్య పేరు పెట్టాలని అభిప్రాయం పడ్డారు.గతంలో బాల కృష్ణయ్య స్టేడియం శిధిలావస్థలో ఉందని నూతన స్టేడియం నిర్మించారు.గతంలో స్టేడియం గ్రౌండ్ లో బాల క్రిష్టయ్య పేరుతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి హాకీ ఫుట్ బాల్ వివిధ రంగాల్లో క్రీడాకారులు ఈ ప్రాంగణం నుంచి రాష్ట్ర ,జాతీయ స్థాయిలో పాల్గొని ఉన్నత ఉద్యోగాలలో స్థిర పొందారు.వనపర్తి నియోజకవర్గంలో డాక్టర్ బాల కిష్టయ్య పాలన విద్యాసంస్థల అభివృద్ధి నూతన భవనాలు జరిగాయని రేపటి భావితరాలు ఇలాంటి నాయకులు మార్గదర్శకం నేటికి డాక్టర్ బాలక్రిష్టయ్య అంటే వనపర్తి ప్రజలు రెండు చేతులతో మోక్కుతారని తెలిపారు.తక్షణమే అధికారులు ప్రజా ప్రతినిధులు డాక్టర్ బాల క్రిష్టయ్య క్రీడా ప్రాంగణ%శీ% పేరిట బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



**టి మీడియా, ఫిబ్రవరి 16, పినపాక ప్రతినిధి:**
మండల పరిధిలోని చే గర్భాల దుగినేపల్లి ప్రధాన రహదారిపై ఆదివారం లారీ బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్ర గాయాల పాలయ్యారు.సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ రాజకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఎస్సై రాజకుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఇద్దరు వ్యక్తులు మల్లూరు నుండి మణుగూరు వైపు వస్తుండగా ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిపారు.మృతుడు మాటూరి హనుమంతరావు కొత్త మల్లూరు గ్రామం కు చెందినవాడిగా గుర్తించారు. గాయపడిన మరో వ్యక్తి చర్ల మండలం గీసరెల్లి గ్రామానికి చెందిన మునిగేలా నాగేశ్వరరావుగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు తెలిపారు.గాయపడిన వ్యక్తిని మణుగూరు హాస్పిటల్ కి తరలించగా మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి



తరలించారు.

## మణుగూరు లయన్స్ క్లబ్ కు అవార్డులు

- అందుకున్న ప్రెసిడెంట్ సత్య ప్రకాష్




**టి మీడియా, ఫిబ్రవరి 16, పినపాక ప్రతినిధి:**
లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు కి అవార్డుల పంట పండింది. మణుగూరు క్లబ్ ప్రెసిడెంట్ నల్లగట్ల సత్య ప్రకాష్ నాయకత్వంలో ఏజెన్సీ ప్రాంతమైన మణుగూరు డివిజన్ లో చేస్తున్న సామాజిక సేవ, చైతన్య కార్యక్రమాలకు గాను ఆదివారం సత్తుపల్లి లో జరిగిన లయన్స్ రీజనల్ మీట్ అవార్డు ఫంక్షన్ లో అవార్డ్స్ రీజనల్ చైర్ పర్సన్ మందపాటి ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా లయన్స్ క్లబ్ మణుగూరు కి అందజేశారు. క్లబ్బు ఓవరాల్ సామాజిక చైతన్య సేవా కార్యక్రమాలకు గాను రీజనల్ బెస్ట్ సెకండ్ ప్రెసిడెంట్ గా మణుగూరు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ నల్లగట్ల సత్య ప్రకాష్ కు బెస్ట్ సర్వీస్ ప్రెసిడెంట్ అవార్డును అందజేశారు. జిల్లాలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన లయన్స్ క్వెస్ట్ ప్రోగ్రాం యూత్ ఎంపవర్మెంట్ ప్రోగ్రాం నైపుణ్యాలు, నైతిక విలువలతో కూడిన సమాజ నిర్మాణం కోసం టీచర్లకు, విద్యార్థులకు శిక్షణ అందిస్తున్నందుకు గాను, ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల ఆకలి తీర్చుటకు మధ్యాహ్న భోజన పథకానికి హంగర్ రిలీఫ్ ప్రోగ్రాం కు, ఉచిత డయాబెటిక్ ప్రోగ్రామ్లకు అవార్డులు లభించాయి. ఉత్తమ సేవలకు గాను సెక్రటరీ షేక్ మీరా హుస్సేన్, ట్రెజరర్ ఎం శ్రీనివాసరావు లకు సేవ అవార్డ్స్, ఓవరాల్ గా క్లబ్బుకు సేవ అవార్డ్స్ లభించాయి. ఈ సందర్భంగా రీజనల్ చైర్ పర్సన్ ఎం. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ,లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు ప్రెసిడెంట్ నల్లగట్ల సత్య ప్రకాష్ నాయకత్వంలో వివిధ సామాజిక సేవల రంగాలలో చేసిన విశిష్ట సేవలకు గాను పురస్కారాలు లభించాయని, వీరి సేవలు పలువురికి స్ఫూర్తిదాయకం అన్నారు. రానున్న కాలంలో మరింత సామాజిక సేవలు చేసి జిల్లాలోనే అత్యుత్తమ అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ నలగడ్డ సత్య ప్రకాష్ సెక్రటరీ షేక్ మీరా హుస్సేన్ ట్రెజరర్ ఎం శ్రీనివాసరావు లయన్స్ క్లబ్ సభ్యులు ఆడబాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ సభ్యులు ఆడబాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## పుట్టు చీర కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 16, వనపర్తి బ్యూరో :**
గోపాల్ పేట్ మండలం పోలికపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు తిరుపతయ్య తమ్ముడు బుచ్చయ్య కూతురు హారిక పుట్టు చీర కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి , వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి హాజరై హారిక ను అక్షింతలు వేసి దీవించారు.ఈ కార్యక్రమంలో గోపాల్ పేట్ నాయకులు జిల్లెల ప్రవీణ్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, పెబ్బేర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్, ముని, శేఖర్, గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక

**టీ మీడియా, ఫిబ్రవరి16,మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని భవానినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులుగా అధ్యక్షులు గోపాల కృష్ణ, జనరల్ సెక్రటరీ ప్రతాప్ రెడ్డి , ట్రెజరర్ వెంకటేష్ , శివరాం, చంద్రశేఖర్, జగన్ లు నూతనంగా ఎన్నికైన సందర్బంగా ఈ రోజు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకి శాల్వాతో సత్కరించారు. ఈ సందర్బంగా హన్మంతన్న మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి ఎల్లప్పుడు తోడుగా ఉంటానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎలుకలు కరుస్తున్నాయని ఫిర్యాదు

**టీ మీడియా, ఫిబ్రవరి 16, అశ్వరావుపేట:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో కేజీబీవీ బాలికల హాస్టల్ లో ఎలుకల నివారణకు చర్యలు చేపట్టాలని ఎస్ ఎఫ్ ఏ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సంఘం అధ్యక్షు, కార్యదర్శి, మంద నాగకృష్ణ, భయ్యా అభిమన్యు, డీఈఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను పై ఎలుకలు రాత్రులు సమయంలోదాడి చేస్తున్నాయని వారు భయభ్రాంతులకు గురవుతున్నారని వెల్లడించారు.

## తాళ్లూరి నవ నవితికి హాజరైన మంత్రి తుమ్మల


**టి మీడియా, ఫిబ్రవరి 16, పినపాక ప్రతినిధి:**



బూర్గంపాడు మండలంలోని ఇరవెండి లో ఆదివారం తాళ్లూరి పంచాక్షరయ్య నివాసంలో నవ నవితి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం ఎమ్మెల్సీ తాత మధు హాజరయ్యారు. కార్యక్రమంలో పలువురు కవుల పద్యాలను, వాటి సందర్భాలను కవులు మేధావులు చక్కగా వివరించారు. 30 మంది అడిగిన ప్రశ్నలకు తాళ్లూరి పంచాక్షరయ్య గద్య, పద్య రూపంలో చలోక్తిగా సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల విద్యావంతులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న ప్రజలందరినీ సల్లంగా చూడు

- బిఆర్ఎస్విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**టీ మీడియా, ఫిబ్రవరి 16, మేడ్చల్:**
గాజుల రామారం మెట్కని గూడ లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు నిర్వహించిన జాతర కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై మల్లికార్జున స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సంధర్బంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ మల్లన్న దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, మూసా ఖాన్, తారా సింగ్, తెలంగాణ సాయి, సుంకరి చందు, విజయ్, శ్రీశైలం, ప్రసాద్, జగద్గిరిగుట్ట శ్రీ వేంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, శివ నాయక్, మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ సభ్యులు పరిశే శ్రీనివాస్ యాదవ్, పాండు యాదవ్, మల్లేష్ యాదవ్, బాల్ రాజ్ యాదవ్, ఆంజనేయులు యాదవ్, యాదగిరి యాదవ్, సత్యనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొన ఎమ్మెల్యే



**టీ మీడియా, ఫిబ్రవరి 16,మేడ్చల్:**
మేడ్చల్ నియోజకవర్గం మేడ్చల్ మున్సిపాలిటీ పరిధి అత్వెల్లి లోటస్ కాలనీలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో జరిగిన మల్లికార్జున స్వామి కళ్యానోత్సవ కార్యక్రమంలో చామకూర మల్లారెడ్డి మాజీ మంత్రివర్యులు మల్లికార్జున స్వామి ఆశీస్సులు స్వీకరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం నిర్మాణానికి1,51,116 విరాళం

**టి మీడియా, ఫిబ్రవరి 16, పినపాక ప్రతినిధి:**



అశ్వాపురం మండల పరిధిలోని మొండికుంటలో మార్చి 9 వ తారీఖున ప్రతిష్ఠించనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ నిర్మాణ, వ్యయ ములకు మొండికుంట గ్రామస్తులు ,సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు, సుగుణ దంపతులు, తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు ఆదివారం 1,51,116 రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ మర్రి మల్లారెడ్డి, రామ పెద్దలు జాలె రామకృష్ణారెడ్డి,కందాల వెంకటరెడ్డి, తిప్పారెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మేడవరపు సుధీర్, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేత జట్టు

- కప్పును బహుకరించిన ఎమ్మెల్యే



**టీ మీడియా,ఫిబ్రవరి 16,గోదావరిఖని :**
అంతర్గాం మండలంలో ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం రామగుండం నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ పోటీలలో మొదటి విజేత గా విలేజ్ అంతర్గాం,రెండో విజేత రామగుండం రైల్వే టీం గెలుపొందడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిది గా విచ్చేసిన రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ పాల్గొని విజేతకు బహుమతులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆంగోత్ రవికుమార్,ట్రస్ట్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి జాతరలో కొలన్ హన్మంత్ రెడ్డి




**టీ మీడియా, ఫిబ్రవరి 16,మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్ పరధిలోని మెట్టుకానిగూడలో శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామిఆలయం కమిటీ సభ్యులు నిర్వహించిన మల్లన్న జాతరలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ:సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాండు యాదవ్, బాల మల్లేష్, ఆంజనేయులు, శ్రీశైలం యాదవ్, 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి మరిచి ఆస్తి పన్ను వసూలు

- పేర్లు మారని ఆర్టిఐ బోర్డు
- నిర్లక్ష్యం వహిస్తున్న కమీషనర్

**టీ మీడియా, ఫిబ్రవరి 16, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా వనపర్తి మున్సిపాలిటీలో ఆస్తి పన్ను, నల్ల బిల్లులు, ట్రేడ్ లైసెన్స్ ల వసూళ్లకు రంగంలోకి దిగిన పుర కమిషనర్ వెంకటేశ్వర్లు. వార్డులలో సరైన వసతులు కల్పించని మున్సిపాలిటీ వసూళ్ల మాత్రం ప్రజలను ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. వనపర్తి మున్సిపాలిటీలోని కొన్ని వార్డులలో నేటికీ సరైన వీధి దీపాలు, మురికి కాలువలు, ప్రజలకు త్రాగునీరు అందించడానికి నల్లాలు లేవు. నేటికీ చాలా వార్డులలో శానిటేషన్, త్రాగునీటి సమస్యలు ఉన్నాయి. ఆర్టీసీ కాలనీలో బసవన్న గడ్డలో 22వ వార్డు గణేష్ నగర్, శ్వేతా నగర్ కాలనీలలో నీటి సమస్య లేకుండా పైపులు లీకేజీ లేకుండా అక్కడున్నా లైన్మెన్ ల ద్వారా సమాచారం తీసుకొని సరి చేయించి నీళ్లు వృధాగా పోకుండా నీటిని కాపాడటంలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలం అయ్యారు. ప్రతి వార్డులలో, కాలనీలను సందర్శించి డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరుచుటకు తగు అభివృద్ధి చర్యలు తీసుకోవడం లేదు. గాంధీ చౌక్ లో పైప్ లైన్ డామేజ్ అయితే వెంటనే సరి చేయకపోవడంతో రోడ్డుపై వారం రోజులుగా నీరు వృధాగా పోతుంది. మారెమ్మ కుంట దగ్గర ఉన్న మటన్, చికెన్ షాప్ లోని వ్యర్థాలు, అదేవిధంగా హెయిర్ కటింగ్ వ్యర్థాలు మున్సిపాలిటీ చెత్త బండికి వెయ్యకుండా అక్కడ ఉన్న దర్గా వెనుక వేయడంతో వీధి కుక్కల బెరద, వ్యర్థాల దుర్వాసనతో ప్రజలు ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరెమ్మ కుంట దగ్గర రోడ్డుపైన చేపల విక్రయాలతో వాహనదారుల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది . మున్సిపాలిటీ అధికారులు వారిచ్చే మామూళ్లకు అలవాటు పడి వారిని ఏమనడం లేదు. దాంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంటి పన్ను వసూలు చేస్తున్న కమిషనర్ వార్డులలో నేటికీ ఇంకా ఇంటి నెంబర్లు లేని ఇండ్లు ఎన్నో ఉన్నాయి. ముందు వాటికి ఇంటి నెంబర్లు ఇచ్చి ప్రజా సమస్యల పరిష్కరించి అప్పుడు ఇంటి టాక్స్ వసూలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అభివృద్ధి చేయకుండా ఇంటి పన్ను వసూళ్లకు పాల్పడితే మాత్రం ప్రజల నుండి వ్యతిరేకత ఏర్పడక తప్పదు.






### నిర్లక్ష్యం వహిస్తున్న కమీషనర్

సమాచార హక్కుచట్టం- 2005-అధికారం ప్రతి సామాన్యుడికి ఉంది. ఏ ఆఫీసుకు అయిన పోయి పని చేయించుకోవటం ప్రతి పౌరుడు యొక్క హక్కు. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే వెళ్ళినా తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టటం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టం భారతదేశమంతటా అమలులోకి వచ్చింది. దీనిని ఉపయోగించుకొని, ప్రభుత్వ పనులపై సమాచారాన్ని పొందవచ్చు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సహాయ పౌర సమాచార అధికారి, పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారుల పేర్లు వారి ఫోన్ నెంబర్లను, ప్రజలకు కనిపించే విధంగా బోర్డుమీద ఉండాలి.సమాచార హక్కు చట్టం బోర్డును కూడా ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. వనపర్తి జిల్లా వనపర్తి మున్సిపల్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డును ఏర్పాటు చేయడంలో కమీషనర్ అలసత్వం వహిస్తున్నారు. కామీషనర్ మారిన ఇంతవరకు బోర్డు మీద పేరు మారలేదు. గతంలో కమీషనర్ గా పని చేసిన పూర్ణచందర్ బదిలీ కావడంతో అతని స్థానంలో వెంకటేశ్వర్లు పదవి బాధ్యతలు చేపట్టారు. పదవి బాధ్యతలు చేపట్టిన ఎప్పటికీ అతని పేరే ఉంది. ఇంతవరకు సమాచార హక్కు చట్టం బోర్డులో అప్పిలేట్ అధికారి అయిన



## కుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతి

**టీ మీడియా, ఫిబ్రవరి 16, వనపర్తి బ్యూరో :**
పెద్దమందడి మండలం అల్వల గ్రామంలో రైతుల పొలంలో అదివారం ఉదయం కుక్కలు వెంటపడటంతో చుక్కల దుప్పి మృతి చెందడం జరిగింది.అటువైపు సోలార్ సంబంధించిన కార్మికులు చూసి ఫారెస్ట్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మంజుల వారి సిబ్బందిని సెక్షన్ ఆఫీసర్ నరేష్,బీట్ ఆఫీసర్ వంశీ,ని పంపించి సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన చుక్కల దుప్పిను పంచనామా చేసి పెద్దమందడి వెటర్నరీ ఆసుపత్రికి తీసుకెళ్లగా మృతిచెందిన చుక్కల దుంప కుక్కల దాడిలో మృతి చెందిందని నిర్ధారించారు. అనంతరం మృతి చెందిన చుక్కల దుప్పిను ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.రైతులు అడవి జంతువులకు సంబంధించి ఏమైనా సంఘటనలు తెలిస్తే ఫారెస్ట్ సిబ్బందికి తెలియజేయాలని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మంజుల తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ నరేష్,బీట్ ఆఫీసర్ వంశీ,ఫారెస్ట్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.



## కుల గణన సర్వేలో దరఖాస్తు చేసుకొండి

- జవహర్ నగర్ కమిషనర్ వసంత

**టీ మీడియా, ఫిబ్రవరి 16,కాప్రా:**
కుల గణన సర్వేలోపాల్గొనని వారికి ప్రభుత్వం మరోసారి అవకాశంకల్పిస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకునిమీ కుటుంబ వివరాలు తెలుపగలరని కమిషనర్వసంత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ కుల సర్వేలోపేరు నమోదు చేసుకొని కుటుంబాలుస్వచ్ఛందంగా ప్రజా పాలన సేవా కేంద్రంకార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేశామనితెలిపారు. ఈ నెల 16 నుంచి 28 వరకు దరఖాస్తులు తీసుకుంటామని, ఉదయం 9గంటలనుంచి సాయంత్రం 5గంటల వరకు అధికారులుఅందుబాలులో ఉంటారని, ఏమైనా సందేహాలుఉంటే టోల్ఫ్రీ నెంబర్ 8978995862కు కాల్చేయగలరని పేర్కొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

**టీ మీడియా, ఫిబ్రవరి 16,మేడ్చల్:**
ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సూరారం డివిజన్ వైష్ణవి నగర్ నందు నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన యాగంలో పాల్గొని స్వామి వారి అశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్బంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.మనం చేపట్టే ప్రతి కార్యక్రమంలో విఘ్నాలను తొలగించి శుభాలను చేకూర్చే లక్ష్మీ గణపతి స్వామివారన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మాజీ కౌన్సిలర్ జక్కుల కృష్ణ యాదవ్, వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు వేమన్ రెడ్డి, యాదగిరి, అధ్యక్షులు వెంకట నరసయ్య, ప్రధాన కార్యదర్శి నాగభూషణం, ఆలయ కమిటీ సభ్యులు రాము, శ్రీనాథ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, దొర బాబు తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక చట్టాలు-రక్షణ కోసం పోరాడుదాం-టీయుసీఐ

**టీ మీడియా,ఫిబ్రవరి16,సింగరేణి(కారేపల్లి):**
పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను మోడీ సర్కార్ కాలరాస్తుందని హక్కులను కాపాడుకోవడానికి పోరాటమే మార్గమని టీయుసీఐ జిల్లా కార్యదర్శి జి రామయ్య అన్నారి. ఆదివారం కారేపల్లి టియుసిఐ కారేపల్లి కామేపల్లి ఏరియా మహాసభ ధారావత్ సక్రు అధ్యక్షతన జరిగింది. ఆ సభలో రామయ్య మాట్లాడుతూ సంఘటిత ఆ సంఘటిత కార్మిక వర్గం కార్మిక చట్టాల రక్షణ కోసం మరో పోరాటానికి సన్నద్ధం కావాలని, మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని వారు కోరారు. గ్రామపంచాయతీ, ఆశ, అంగన్వాడి, భవన నిర్మాణ, ఆటో రంగాల కార్మికులకు పనికి భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ నాయకులు పెరబోయిన వెంకన్న, ఖైరుద్దీన్, జోగా నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు గుగులోతు తేజ, తదితరులు పాల్గొన్నారు.





## సొంత గ్రామానికి వచ్చిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి

**టీ మీడియా ,ఫిబ్రవరి 16, ఆత్మకూరు:**
సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎన్నికై మొదటిసారి ఆత్మకూరు అమరచింత మండలానికి వచ్చారు. సిపిఎం లో 35 సంవత్సరాలుగా వివిధ హొదాలలో పనిచేస్తూ, రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికై సొంత ఊరికి వచ్చిన సందర్భంగా ఎర్ర జెండాలతో ఘనంగా స్వాగతం పలుకుతూ సన్మానించిన సిపిఐ పార్టీ ఆత్మకూరు మండల కమిటీ రాబట్టు,మోష,చెన్నప్ప కాజా, సీ ఎన్ శెట్టి, భరత్ లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## తల్లి, ఇద్దరు పిల్లల ప్రాణాలు తీసిన క్షణికావేశం

**టీ మీడియా ,ఫిబ్రవరి 16,జగిత్యాల:**
క్షణికావేశం తల్లితో పాటు ఇద్దరు పిల్లల ప్రాణాలు తీసింది. భర్తపై కోపంతో పిల్లలకు విషమిచ్చి, భార్య ఆత్మహత్యకు పాల్పడింది. తల్లి రెండు రోజుల క్రితం మృతి చెందగా, ముక్కుపచ్చలారని ఇద్దరు చిన్నారులు హాస్పిటల్?లో మృత్యువుతో పోరాడి ప్రాణాలు వదిలారు. ముగ్గురు మృతితో జగిత్యాల జిల్లా మద్దులపల్లిలో విషాదం నెలకొంది. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం మద్దులపల్లిలో తన ఇద్దరు పిల్లలకు విషమిచ్చి తల్లి కూడా ఆత్మహత్యకు పాల్పడటం కలకలం సృష్టిస్తోంది. వివరాల్లోకి వెళితే, కంబాల హారిక ఇంట్లో కొన్ని వ్యక్తిగత కారణాలు, భర్త వేధింపుల వల్ల కుమారుడు కృష్ణాంత్ (10), 8 ఏళ్ల కుమార్తె మాయంత లక్ష్మికి ఈ నెల 13న సాయంత్రం విషపదార్థమిచ్చి తాను కూడా సేవించి ఆత్మహత్యకు పాల్పడింది.13న రాత్రి జగిత్యాల ఆసుపత్రిలో చికిత్స పొందుతూ హారిక మృతి చెందింది. ఇద్దరు పిల్లలు ప్రాణాపాయ స్థితిలో ఉండగా హైదరాబాద్?కు తరలించారు. పిల్లలిద్దరూ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. తల్లి ఇద్దరు పిల్లల మృతికి భర్త తిరుపతే కారణమని హారిక పుట్టింటివారు ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఒగ్గు కళాకారుడు అయిన తిరుపతికి మరో మహిళతో వివాహేతర సంబంధం ఉందని హారిక కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.మద్దులపల్లి గ్రామానికి చెందిన కంబాల హారిక (30) వారి పిల్లలైన కృష్ణాంత్, మహంతి లక్ష్మి(8) ఇంట్లో కొన్ని కారణాలు, భర్త వేధింపుల వల్ల క్షణికావేశంలో విషపదార్థం సేవించి ఆత్మహత్యకు పాల్పడింది. వారి పిల్లలు కూడా సేవించినట్లు తెలిసింది. చికిత్స పొందుతూ కంబాల హారిక 13వ తేదీన మృతి చెందడం జరిగింది. 16వ తేదీన ఆమె ఇద్దరు పిల్లలు చికిత్స తీసుకునే క్రమంలోనే చనిపోవడం జరిగింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం.”
– రవి కిరణ్, పెగడపల్లి ఎస్ఐ





**వివాహేతర సంబంధమే కారణమా?**
12 ఏళ్ల క్రితం తిరుపతికి హారికతో వివాహం కాగా, ఇద్దరు పిల్లలు పుట్టాక వరకట్నం కోసం వేధించడంతో పాటు మరో మహిళను ఇంటిదాకా తీసుకురావడంతోనే మనస్తాపం చెంది భర్తకు వీడియో కాల్ చేసి ఆత్మహత్య చేసుకున్నట్లు పుట్టింటివారు తెలిపారు. హారిక ఇద్దరు పిల్లల మృతికి కారణమైన భర్తపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరొకరికి ఇలాంటి అన్యాయం జరగకుండా చర్యలు ఉండాలని హారిక సోదరుడు, మరదలు విజ్ఞప్తి చేశారు.

**పోలీసుల అదుపులో మృతురాలి భర్త**
భార్య, ఇద్దరు పిల్లల మృతితో ఇక తానెందుకు బతకాలని బోరున విలపించాడు భర్త తిరుపతి. హారిక పుట్టింటి వారు ఫిర్యాదు మేరకు పెగడపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని తిరుపతిని అదుపులోకి తీసుకున్నారు. ఆత్మహత్యకు ముందు వీడియో కాల్?లో హారిక భర్త తిరుపతి తో మాట్లాడి సూసైడ్ చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలపడంతో హారిక తిరుపతి సెల్ ఫోన్?లను పోలీసులు స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టారు.

## సీసీ రోడ్డు పనులకు భూమి పూజ

**టీ మీడియా ,ఫిబ్రవరి 16 ,ఆత్మకూరు :**
వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం తిప్పడం పల్లి గ్రామంలో గ్రామ అభివృద్ధిలో భాగంగా గ్రామంలో సీసీ నిర్మాణానికి మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ ఎంపీ నిధుల నుండి 5 లక్షల రూపాయలను మంజూరు చేశారు. ఈ సందర్భంగా మక్తల్ నియోజకవర్గ బిజెపి నాయకులు కంబలాపురం రాము భూమి పూజ చేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ రేచింతల శ్రీనివాస్ విష్ణువర్ధన్ రెడ్డి,ఎద్దుల రాజు ఎల్లన్న,పార్టీ బూత్ అధ్యక్షులు మహేష్ రాజు సీనియర్ నాయకులు బాలరాజు, శంకర్,పరమేశ్ జగదీష్, తిరుపతి, శివయ్య చెన్నయ్య, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యం తో యువకుడి మృతి

**టీ మీడియా,ఫిబ్రవరి16,సింగరేణి(కారేపల్లి):**
కారేపల్లి మండలం భీక్యాతండాకు చెందిన వాంకుడొత్ అఖిల్(22)ఆనారోగ్యంతో ఆదివారం హైదరాబాద్ లో మృతి చెందారు. అఖిల్ తండ్రి వాంకుడోత్ హచ్చు భూపాల్ పల్లి లో సింగరేణి ఉద్యోగి. వాంకుడొత్ అఖిల్ ఎంబీబీఎస్ రెండోవ సంవత్సరం గోదావరిఖనిలో చదువుతున్నాడు. అఖిల్ కు జ్వరం వచ్చి ప్లేట్లెట్ కౌంట్ తగ్గింది. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించగా అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతదేహాన్ని యువసేన రాష్ట్ర నాయకులు అజ్మీర వీరన్న సందర్శించి నివాళులర్పించారు.



## వద్దూరి సీతమ్మకు నివాళ్లు

**టీ మీడియా,ఫిబ్రవరి16,సింగరేణి(కారేపల్లి):**
సీపీఐ(ఎం) నాయకులు వద్దూరి వీరబాబు మాతృమూర్తి తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన వద్దూరి సీతమ్మ సంస్మరణ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, సింగరేణి మండల కార్యదర్శి కే.నరేంద్ర హాజరై సీతమ్మ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతురాలు సీతమ్మకు ముగ్గురు కుమారులు. పుల్లయ్య, వీరబాబు, శ్రీను రెండవ కుమారుడు వద్దూరి వీరబాబు సింగరేణి మండలం మాణిక్యారం సిపిఐ(ఎం) గ్రామశాఖ సభ్యుడిగా పనిచేస్తున్నాడు. సీతమ్మ తన పుత్రులను మంచి మార్గంలో పెంచి కమ్యూనిస్టులుగా తీర్చిదిద్దారని, ప్రజా సమస్యలపై పోరాడుతూ సమాజ స్థాపన ధ్యేయంగా పని చేస్తున్నారని కొనియాడారు. సీతమ్మ మృతి సిపిఐ(ఎం) కు తీరని లోటు అని అన్నారు. వద్దూరి సీతమ్మకు నివాళులు అర్పించిన వారిలో సీపీఐ(ఎం) నాయకులు పోతర్ల నాగేశ్వరరావు, రేపాకుల వీరభద్రం, మాణిక్యారం మాజీ సర్పంచ్ భూక్య రంగారావు, బత్తుల బాబు, సిపిఐ నాయకులు వెంకటరెడ్డి, వల్లపు మల్లయ్య, పోలేపల్లి రవి, అనుసూరి శ్రీనివాసరావు, దేగటి రాజు, కరపటి లక్ష్మయ్య, పాయం వెంకటేశ్వర్లు, నానబాల మల్లయ్య తదితరులు ఉన్నారు.



## గదుల నిర్మాణానికి ఎంపీ నిధులు

**టీ మీడియా ,ఫిబ్రవరి 16, దేవరకద్ర:**
దేవరకద్ర నియోజకవర్గం అడ్డాకుల మండలం కందూరు శ్రీ రామలింగేశ్వర స్వామి విశ్రాంతి గదుల నిర్మాణానికి గాను ఎంపీ లాడ్స్ నిధుల నుండి ఎంపీ డీకే అరుణమ్మ నిధులు కేటాయించరు.అట్టి విశ్రాంతి గదుల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్, అడ్డాకుల మండల అధ్యక్షుడు రమేష్, గట్టు మల్లేష్, అప్పరాల విష్ణువర్ధన్ రెడ్డి, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎలక్ట్రానికల్ షాపును సందర్శించిన ఆదిత్య రెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 16, వనపర్తి బ్యూరో :**
పెబ్బేరు పట్టణ కేంద్రంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి కుమారుడు గౌని యుగంధర్ రెడ్డి ఎలక్ట్రానిక్ షాప్ లో విద్యుత్ ప్రమాదవ రీత్యా షాప్ అంతా అగ్నికి హాహుతి కావడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ జల్లెల ఆదిత్య రెడ్డి అదివారం షాప్ ను సందర్శించి యుగంధర్ రెడ్డితో సంఘటన ఎలా జరిగిందో ఆరా తీయడం జరిగింది. భారీగా ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనుంపల్లి మహేశ్వర్ రెడ్డి, సాయి రెడ్డి, వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ వల్లపు రెడ్డి రణధీర్ రెడ్డి, పాతపల్లి చంద్రశేఖర్, మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పి అనిల్, ఎన్ఎస్యుఐ టౌన్ అధ్యక్షులు నరేష్, సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా వనపర్తి మండలం మెంటేపల్లి గ్రామం రాఘవేంద్ర నగర్ కాలనీలో బంగారు మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టకు హాజరు కాలేకపోవడంతో అదివారం జిల్లెల ఆదిత్య రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆదిత్య రెడ్డిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్మారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి మన్యపు రెడ్డి , అశోక్ రెడ్డి, రాఘవరెడ్డి , రవీందర్ రెడ్డి, భరత్ రెడ్డి, యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## టి కొట్టులో ఎమ్మెల్యే

**టీ మీడియా ,ఫిబ్రవరి 16, మక్తల్ :**
ఉదయం నుండి సాయంత్రం దాకా నారాయణపేట, మక్తల్ నియోజకవర్గాల్లో శుభకార్యాలకు హాజరైరోడ్డు పక్కన టీ కొట్టు లో చాయ్ తాగి ప్రజల కష్టసుఖాలను తెలుసుకున్న ఎమ్మెల్యే. మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి రేయింబవళ్లు ప్రజల కోసమే పని చేస్తూ ముందుకు వెళుతున్నారు.మక్తల్ నియోజకవర్గం తోపాటు నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగిన పలు శుభకార్యాల్లో పాల్గొని మన ఎమ్మెల్యే అందరివాడు అనిపించుకున్నారు. ఇంత బిజీ షెడ్యూల్ లో కూడా నారాయణపేట నుంచి వస్తుండగా ఉట్కూర్ చెక్ పోస్ట్ వద్ద రోడ్డు పక్కన ఉన్న టీ కొట్టు వద్ద ఆగి అందరితో మాట్లాడి చాయ్ తాగుతూ కష్టసుఖాలను తెలుసుకోవడంతో పాటు చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆరా తీశారు. రేయింబవళ్లు ప్రజల కోసమే పనిచేస్తున్న ఎమ్మెల్యేగా డాక్టర్ వాకిటి శ్రీహరి ని పలువురు అభినందిస్తూ సేవలను కొనియాడుతున్నారు.



## కుంభమేళాకు వెళ్లి వస్తూ ....ప్రమాదంలో మహిళ మృతి

**టీ మీడియా ,ఫిబ్రవరి 16,ధర్మపురి :**
మధ్యప్రదేశ్ లోని రేవా ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణానికి చెందిన వెంగళ ప్రమీల (58) రోడ్డు ప్రమాదంలో గాయపడగ చికిత్స పొందుతూ మృతి చెందారు. కుటుంబ సభ్యులతో కలిసి రెండు కార్ల లో ఉత్తర ప్రదేశ్ కుంభమేళాకు వెళ్లి వస్తుండగా ఒక కారుకు ప్రమాదం జరిగింది. చికిత్స పొందుతూ ప్రమీల మృతి చెందింది. ప్రమీలకు ఇద్దరు కుమారులు ఉన్నారు, ప్రమీల గోదావరి నది తీరాన కొబ్బరికాయలు అమ్ముతూ జీవనం సాగిస్తుంది. ఇటీవలనే భర్త గుండెపోటుతో మృతి చెందాడు.

## ఏపీలో ‘జీబీఎస్’ మరణం

### చికిత్స పొందుతూ మహిళ మృతి

**టీ మీడియా ,ఫిబ్రవరి 16, గుంటూరు :**
ప్రస్తుతం దేశంలో ఎక్కువగా వినిపిస్తున్న పేరు జీబీఎస్ (గులియన్ బారీ సింద్రోమ్). ఇది ఒక నరాల వ్యాధి. దీనిని మొదటగా మహారాష్ట్రలో నిర్ధారించారు. లక్షమందిలో ఒకరికి అరుదుగా కనిపించే వ్యాధి. ఈ కేసులు రాష్ట్రంలో ఒక్కసారిగా పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ వ్యాధితో ఏపీలో ఒకరు మరణించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రకాశం జిల్లాకు చెందిన మహిళ మృతిచెందింది.దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కొమరోలు మండలం అలసందలపల్లికి చెందిన కమలమ్మ తీవ్రజ్వరం, కాళ్లు చచ్చు పడిపోవడంతో తొలుత గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. ఆమె పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరు జీజీహెచ్?కి తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. గత 13 రోజులుగా ఆమెకు వెంటిలేటర్పై చికిత్స అందిస్తున్నారు. ఈ క్రమంలోనే చికిత్స పొందుతూ ఇవాళ సాయంత్రం మరణించింది. కమలమ్మ మృతిని జీజీహెచ్ సూపరింటెండెంట్ రమణ యశస్వి ధ్రువీకరించారు. మరోవైపు ఇప్పటికే అలసందలపల్లి అధికారులు శానిటేషన్ చేపట్టారు. గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించామని వారిలో లక్షణాలు కనిపించలేదని వెల్లడించారుమరోవైపు జీజీహెచ్?లో ఈ నెల 11న ఒక్కరోజే ఏడు కేసులు వచ్చాయి. ప్రకాశం, పల్నాడు, ఏలూరు జిల్లాల నుంచి నలుగురు, గుంటూరు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ముగ్గురు ఈ వ్యాధి లక్షణాలతో ఆస్పత్రిలో చేరారు. వారిలో ఇద్దరు వెంటిలేటర్పై చికిత్స పొందుతున్నారు. అదే వ్యాధితో కాకినాడలో ఇటీవల ఇద్దరు చేరారు. ప్రస్తుతం ఏపీలోని వేర్వేరు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ వ్యాధితో చికిత్స పొందుతున్నారు.ఇది అంటువ్యాధి కాకపోయినా అప్రమత్తంగా ఉండాల్సినదేనని వైద్యులు సూచిస్తున్నారు. ఇది ఒకరకంగా పక్షవాతం లాంటిదే అని చెబుతున్నారు. చాలావరకు ఇతరత్రా ఇన్ఫెక్షన్లు వచ్చినవారికే మొదలవుతుందన్నారు. వ్యాధి తీవ్రమైతే కండరాలు చచ్చుబడతాయని పేర్కొంటున్నారు. వ్యాధి లక్షణాల్ని సకాలంలో గుర్తించి చికిత్స పొందితే ప్రమాదకరం కాకముందే నయం చేయవచ్చని వివరిస్తున్నారు. ముఖ్యంగా కలుషితమైన నీరు, ఆహారం ద్వారా ఇది వ్యాపిస్తుందని తెలియజేస్తున్నారు. పెద్దవారికే వచ్చే ఈ వ్యాధి ఇప్పుడు చిన్నారులకు, శిశువులకూ సోకడం ఆందోళన కలిగిస్తోంది.ప్రాణాంతకం కాదు గానీ : ఈ వ్యాధి ప్రాణాంతకం కాకపోయినా సకాలంలో గుర్తించి చికిత్స పొందకపోతే ప్రమాదం సంభవిస్తుంది. ఇతర ఇన్ఫెక్షన్లు వచ్చినా, కలుషితమైన నీరు, ఆహారం తీసుకున్నా, పెద్ద ఆపరేషన్లు చేయించుకున్నా ఈ వ్యాధి సోకే అవకాశాలున్నాయి. దీన్ని ముందుగా నిరోధించలేం. కాళ్లు, చేతుల్లో బలహీనత కనిపిస్తే కొద్దివారాల ముందు విరేచనాలు, కడుపునొప్పి ఉన్నాయా అనేది చూడాలి. గులియన్ బారీ సింద్రోమ్ లక్షణాలున్నాయని అనుమానిస్తే వెంటనే ఆసుపత్రిలో చేర్పించాలి. నర్వ్ కండక్షన్, ఎలక్ట్రోమయోగ్రఫీ, సీఎస్ఎఫ్, ఎంఆర్ఐ వంటి పరీక్షల ద్వారా వ్యాధిని వైద్యులు నిర్ధారిస్తారు.

